RAMA VIJETA FILMS
రామ విజేతా ఫిలింస్
తల్లితండ్రులు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె. బాబూరావు
నిర్మాత: కె. ఎ. ప్రభాకర్

కథారధికులు

సావిత్రి	జగ్గయ్య
చంద్రకళ	హరనాధ్
విజయలలిత	శోభన్‌బాబు
సంధ్యారాణి	పద్మశ్రీ రేలంగి
సురేఖ	పద్మశ్రీ నాగయ్య
శ్రీరంజని	చంద్రమోహన్
పుష్పకుమారి	అల్లు రామలింగయ్య
విజయ (నూతన నటి)	బాలకృష్ణ
లకనం (నూతన నటుడు)	సీతారాం

అతిథి నటులు :

డా॥ శివరామకృష్ణయ్య, రావు గోపాలరావు, రామచంద్ అర్జా జనార్ధనరావు, బేబీ రోజారమణి, బేబీ బ్రహ్మాజీ మాష్టర్ విశ్వేశ్వరరావ్, కోళ్ల సత్యం, సూర్యచంద్రరావు.

స్క్రీన్‌ప్లే, దర్శకత్వం :
కె. బాబూరావు

నిర్మాత :
కె. ఏ. ప్రభాకర్

డిస్ట్రిబ్యూటర్స్ :

ఆంధ్ర : జ్యోతీ పిక్చర్స్
సీడెడ్ : నవభారత్
తెలంగాణా : ఉషా ఫిలింస్
మైసూర్ : విజయా పిక్చర్స్ సరూర్‌పేట్

"తల్లి దండ్రులు" కథా సంగ్రహం :

"తల్లి రక్షణలోనే బిడ్డ భవిష్యత్తు బాగుపడుతుంది" అంది కౌసల్య. "తల్లిగా నువ్వు వాణ్ణి పెంచి పెద్దచేయగలవుగాని వాడొక బాధ్యతగల పౌరుడుగా తయారు కావాలంటే తండ్రి శిక్షణ అవసరం" అన్నాడు వెంకట్రామయ్య. "తల్లిగా, తండ్రిగా నేనేవాణ్ణి ప్రయోజకుణ్ణి చేసుకుంటాను" అంటూ పుట్టింటికే వెళ్ళిపోయింది కౌసల్య.

"మనుషులమధ్య మనుషులకోసం బ్రతకడమే మంచితనం. అది నీలోలేదు" అంటూ తన అన్నగారిపిల్లలు విశాలాక్షి, ముకుందం, ఆనందం, విశాలాక్షి కూతురు జానకిలను చూసుకుంటూ ఉండిపోయాడు వెంకట్రామయ్య.

కౌసల్య సంరక్షణలో తిలక్ విద్యాబుద్ధులు ఆలవరచుకున్నాడు. పి. యు. సి. ప్యాసయ్యాడు. వెంకట్రామయ్య పెంపకంలో ముకుందం, ఆనంద్. విశాలాక్షి ఆమె కూతురు జానకి పెద్దవాళ్ళయ్యారు.

వెంకట్రామయ్య పెళ్ళిచూపులకెళ్ళాడు. తండ్రి పెంపకంలో అతిగారాబంగా మరీ అధునికంగా జ్యోతి కనిపించటంజూచి మాటయివ్వలేకపోయాడు. కాని రామదాసుగారింటివద్ద నిరాడంబరంగాఉన్న ఆయనకుమార్తె అన్నపూర్ణనుచూచి ముగ్ధుడయి ఆనంద్‌కు స్థిరం చేశాడు.

వెంకట్రామయ్యమాటనే వేదాక్షరంగా భావించే ఆనంద్ - ఆ సంబంధానికి అంగీకరించాడు. వివాహం జరిగిపోయినా కలహప్రియుడైన లింగయ్య మాటలను విశ్వసించి ఆనంద్ విశాలాక్షులు అన్నపూర్ణను కాపురానికి తీసుకరాలేదు. సూటీపోటీ మాటలుపడిన వెంకట్రామయ్య అయినవాళ్ళనూ, ఇల్లునూ వదులుకొని బయల్దేరాడు.

కాకినాడ మెడికల్ కాలేజీలో M. B. B. S. చదవడానికి నిర్ణయించుకుని తిలక్ వెళ్ళాడు. పోలీసు ఇన్‌స్పెక్టరు ఉద్యోగం వచ్చిన ఆనంద్‌కూడా కాకినాడకు చేరుకున్నాడు. మాధవరావు కుమార్తె జ్యోతికూడా కాకినాడలోనే M. B. B. S. చదవడానికి వచ్చింది.

గమ్యంతెలియకుండా బయల్దేరిన వెంకట్రామయ్యకూడా తిలక్ వద్దకే చేరుకున్నాడు. రక్షకునిగా తిలక్‌వద్దనే ఉంటున్నా తాను తండ్రినని మాత్రం తెలియనివ్వలేదు వెంకట్రామయ్య. కాని తిలక్‌కు ఆయనపట్ల ఒక పూజ్యభావం గౌరవం ఏర్పడింది.

అనుకోని విధంగా కలిసిన ఆనంద్, జ్యోతిలమధ్య ప్రేమయేర్పడి గాంధర్వ వివాహంకూడా జరిగింది. తిలక్, జానకిల [illegible]

మనసులూ, మనుషులూ యిలా చల్లని వాతావరణంలో ఉంటున్నప్పుడే కాకినాడ మెడికల్ కాలేజీలో ఉప్పెనలా సమ్మె విరుచుకుపడింది. ఆ సమ్మెలో పాల్గొనబోయిన తిలక్‌ను పోలీసులు అరెస్టుచేయబోయే సమయాన తానే ఆ తప్పు చేశానని వెంకట్రామయ్య పోలీసులకు చేతులందించాడు!

బిడ్డ భవిష్యత్తును బంగారంచేయగలననే ధీమాతో వచ్చిన కౌసల్య ఆశ లేమయ్యాయ్?

బాధ్యతగల పౌరునిగా తయారుచేయడానికి తండ్రి శిక్షణచాలా అవసరమని దగ్గరుండి వెంకట్రామయ్యచేసిన దేమిటి?

తల్లి దండ్రులుగా వారు ఏం చేశారు?

అగ్నిసాక్షిగా అన్నపూర్ణను వివాహమాడిన ఆనంద్ జ్యోతితోనే కాపురం చేస్తాడా?

కౌసల్య వెంకట్రామయ్యలు తిరిగి కలుస్తారా?

ఈ ప్రశ్నలకు సమాధానాలు మీరు వెండితెరమీదే చూడాలి.

తెనుగుతనంతో మీ హృదయాలు పరవశించాలి.

పాటలు

రచన : శ్రీ ప్రయాగ పాడినవారు : ఎస్. జానకి అండ్ బృందం

గొబ్బియళ్లో గొబ్బియళ్లో కొండలయ్యకు గొబ్బిళ్ళు
ఆదిలక్ష్మి అలమేలమ్మకు అందామైన గొబ్బిళ్ళు "గొబ్బి"
కన్నెపిల్లల కోర్కెలుతీర్చె వెన్నలయ్యకు గొబ్బిళ్ళు
— మా వెన్నలయ్యకు గొబ్బిళ్ళు

ముద్దులగుమ్మ బంగరుబొమ్మ రుక్మిణమ్మకు గొబ్బిళ్ళు
— మా రుక్మిణమ్మకు గొబ్బిళ్ళు "గొబ్బి"

చల్లగ ప్రజలను ఏలేరేడూ రామయ్య తండ్రికి గొబ్బిళ్ళు
— మా రామయ్య తండ్రికి గొబ్బిళ్ళు

కన్నతల్లి కల్పవల్లి సీతమ్మ తల్లికి గొబ్బిళ్ళు
— మా సీతమ్మ తల్లికి గొబ్బిళ్ళు "గొబ్బి"

పాడిపంటల తులతూగే మా భారతమాతకు గొబ్బిళ్ళు
— మా భారతమాతకు గొబ్బిళ్ళు

శాంతి సౌఖ్యం ధర్మం నిలిపే స్వతంత్ర లక్ష్మికి గొబ్బిళ్ళు
— మా స్వతంత్ర లక్ష్మికి గొబ్బిళ్ళు "గొబ్బి"

గొబ్బీ సుబ్బమ్మ సుబ్బణ్ణీయవే
చామంతి పువ్వంటి చెల్లెల్నీయవే
తామరపువ్వంటి తమ్ముణ్ణీయవే
బంతిపువ్వంటి బావనీయవే
మొగలిరేకంటి... ... ...

పాట 2

రచన : శ్రీ కొనరాజు పాడినవారు : ఎల్. ఆర్. ఈశ్వరి
బాలసుబ్రమణ్యం

అతడు : తక్కువేమి మనకు
నువ్వు నాపక్కనుండువరకు
చక్కని చుక్కవు తుమ్మెద రెక్కవు
చిలకలాగ బలె కులుకుతువుంటె

ఆమె : చింతలేదునాకు
నీ నేస్తం చెదరకుండువరకు
సిరి సిరి మువ్వల చిన్నవాడవు
సరసాలాడుతు కవ్విస్తుంటే

అతడు : ముత్తెములాంటి ముక్కువున్నది
ముద్దులుగారె ముఖం ఉన్నది
హై హై హై హై హై
మగవాడిని బోల్తాకొట్టించే కొంటె
వయస్సు నిన్నంటి ఉన్నది ॥చింత॥

ఆమె : పెళ్ళికిముందర చేసినబాసలు
పెద్దల్లోన కలవక ఉంటె
ఇప్పుడుఉండే కొత్తబులుపు
మనకెన్నటికైనా మారకవుంటె

అతడు : మారదు మారదు
మారదు మారదు నా మోజు
పెరుగుతువుందీ రోజుకు రోజు
కొండపల్లి బొమ్మల్లాగానే
కుదిరిపోయినది మనసైజు

ఆమె : సైజులతో పనిఏముంది
చాలినంత సరదావుంది

అతడు : సరదాతో జల్సా జోడిస్తే
మోక్షం సూటిగ కనబడుతుంది ॥చింత॥

పాట 3

రచన : శ్రీ దాశరధి — పాడినవారు : పి. సుశీల

పాటపాడనా ! ప్రభూ !
పాటపాడనా !
నీ కౌగిట వీణను నేనై
నీ పెదవిని వేణువునేనై

పాటపాడనా ప్రభూ పరవశించనా !
పాదాలను పూజించుటకై
పారిజాతకుసుమం నేనై
పరిమిళాలు దోసిటనింపి
మురిసిపోదునా ప్రభూ ! పొంగిపోదునా ॥పాట॥
నీ చూపుల వెన్నెలలోనా
నిదురలేచు కలువను నేనై
కొలనులోని తరగలమీద
నిలచి ఆడనా ప్రభూ ! నిన్ను వేడనా !
గుడిలోపల నీ సన్నిధిలో
గోరంతటి దీపం నేనై
కొండంతటి నీ వెలుతురులో
నిండిపోదునా ప్రభూ !
నీలో కలిసిపోదునా ! ॥పాట॥

పాట 4

రచన : ఆత్రేయ పాడినవారు : ఘంటసాల, ఎస్. జానకి

అతడు : మనిషిని చూశాను
ఒక మంచి మనిషిని చూశాను
మనసు నిద్దురలేచింది
మమత దగ్గరలాగింది
మానవత్వం ఉంది ఉందని
లోన ఏదో పలికింది ॥మనిషిని॥

ఆమె : మనిషిని చూశాను
మనిషిలో మృగమును చూశాను
మనసు వికలమైపోయింది
మమత వికలమై తోచింది
మానవత్వం లేదు లేదని
లోన ఏదో అరిచింది ॥మనిషిని॥

అతడు : మమతే మనసులు కలిపేది
మనసే మనిషిని తెలిపేది
మనసూ మమతా లేదనుకుంటే
మనుగడ ఒకటే బీడయ్యేది
మహాత్ములందుకె వెలిశారు
మానవతనే బోధించారు ॥మనిషిని॥

ఆమె : స్వార్థమె నేడు ఏలుతున్నది
త్యాగమూర్తులను తరుముతున్నది
ధనమే అన్నిట గెలుస్తున్నది
మనసును మమతను కొలుస్తున్నది
మంచికి ఎక్కడ తావేలేదు
మనిషి మనిషిగా లేడీనాడు ॥మనిషిని॥

అతడు : మానవు డెదుగుతువున్నాడు
దేవుని కెదురై నిలిచాడు
తన యిల్లూ వాకిలి ఎల్లలుదాటి
విశ్వమానవుడు తానైనాడు
పెరిగిన హృదయమె దేవాలయము
ప్రేమేదానికి ధ్వజారోహణము ॥మనిషిని॥

పాట 5

రచన : దాశరథి పాడినవారు : ఘంటసాల, పి. సుశీల

అతడు : ఈనాడు అమ్మాయి పుట్టినరోజు
అయినవారి కందరికీ పండుగరోజు
కన్నెపిల్ల వలపులూ
అంతులేని తలపులూ
ఎన్నటికీ మరపురాని ముద్దులరోజు
ఈ పుట్టినరోజు ॥ఈనాడు॥

గారాల గులాబీలు విరబూసేనూ
చిన్నారి చిరునవ్వులు చెలరేగేనూ

ఏనాటికీ అవి నాకోసమే
ఇలా ఏవేళ వెలగాలి చెలిఅందమే
చెలిఅందమే ॥ఈనాడు॥

ఆమె : నన్నేలే నారాజే ననుమరచేనూ
ఒంటరిదైనా మనసు పలవించేనూ
ఇన్నాళ్ళుగా యీ ఎడబాటులో
ఇలా జీవించి ఉన్నాను కన్నీళ్ళతో
కన్నీళ్ళతో ॥ఈనాడు॥

పాట 6

రచన : డా॥ సి. నారాయణరెడ్డి పాడినవారు : ఘంటసాల
యల్. ఆర్. ఈశ్వరి, యస్. జానకి

అతడు : ముద్దులు కురిసే ఇద్దరి మనసులు ముచ్చటలాడాలి
ముచ్చటగొలిపే పచ్చలపల్లకి ముంగిటవాలాలి
ఆమె : నయనాలలో హృదయాలలో
అనురాగ గగనాల అంచులు చూడాలి ॥ముద్దులు॥
ఆమె : తొలకరించే వలపులన్నీ
కలికిచూపుల పులకించనీ
అతడు : చిలిపి పరువాల చిరుగాలిలోన
అందాలన్నీ మందారాలై
అలలై ఊయలలై నన్నలరించనీ ॥ముద్దులు॥
ఆమె : నయనాలలో హృదయాలలో
అనురాగ గగనాల అంచులు చూడాలి
అతడు : బ్రతుకులో మధురిమ
ప్రణయమే ప్రియతమ
ఆమె : రాగహృదయాలు రవళించువేళ
మరులే శిరులై సిగలో విరులై
మమతలూగును ఆనందడోల ॥ముద్దులు॥

ఆమె : నిన్నుకోరీ నీనీడచేరీ
మిన్నులే అందుకున్నానులే
అతడు : వలచి వలపించు చెలి కౌగలింత
ఎదలోవీచీ నిదురేదోచీ
మధువు లూరించు మనసైనవింత ॥ముద్దులు॥

పాట 7

రచన : శ్రీ ఆరుద్ర పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి

ఇదే శృంగారమోయ్ ఇదే ఆనందమోయ్
పరువములోనే మనసుకునచ్చే
సరసములాడి జీవించాలి ॥ఇదే॥
నిషాకనుల జవరాలు హుషారైన చెలికాడు
మజాచేయాలి కలిసి సుఖం పొందాలి మురిసి
అంతా జంటలు కట్టాలి
ఒంపూ సొంపూ వయసూ సొగసూ
వలపుల పంటలు పండాలి
మునిగి తేలాలి ఆనంద కెరటాలలో ॥ఇదే॥
విలాసాలు దోషాలా? వినోదాలు నేరాలా?
ఖుషీలేని ముసలాళ్ళే నిషేధాలు పెడతారు
హద్దూ పద్దూ ఏమీలేని ముద్దూముచ్చట తేలాలి
ఇద్దరు ఒకటై పరవశమొంద ఏమీపాపం లేదోయ్
అమరసౌఖ్యాలు చూడాలి ఈరోజునే ॥ఇదే॥
కులాసాల సయ్యాట - గులాబీల పూదోట
సరాగాల పన్నీటు సుఖించాలి ప్రతిపూట
మైమరపించే ఎదపులకించే
మమతలలోనే కరగాలి
మధువును మించే మైకమునిచ్చే
వలపుల ఒడిలో ఒరగాలి
రాగభోగాల ఉయ్యాల ఊగాలి ॥ఇదే॥

— : శుభం : —

: కళాదర్శకులు :

కథ ఆధారం	...	పోలాప్రగడ సత్యన్నారాయణమూర్తి
సినిమా రూపకల్పన	...	కె. బాబూరావు
మాటలు	....	పినిశెట్టి
పాటలు	...	ఆత్రేయ, దాశరథి, ఆరుద్ర
		డా॥ సి. నారాయణరెడ్డి కొసరాజు, ప్రయాగ
సంగీతం	...	పద్మశ్రీ ఘంటసాల
ప్లేబాక్	...	ఘంటసాల, బాలసుబ్రమణ్యం
		పి. సుశీల, ఎల్. ఆర్. ఈశ్వరి, ఎస్. జానకి
ఫోటోగ్రఫి	...	మాధవ బుల్ బులె
కళ	...	ప్రభాకర్
నృత్యం	...	రాజుశేషు
ఎడిటింగ్	...	ఆర్. హనుమంతరావు
మేకప్	...	భద్రయ్య, నారాయణ, సత్యం
		కోటేశ్వరరావు, చక్రపాణి అప్పారావు, సుబ్బారావు, సీతారాం
దుస్తులు	...	యం. బాబూరావు, వి. వెంకట్రావు
		కె. ఈశ్వరరావు
స్టిల్స్	...	మోహన్ జీజగన్, (మోహన్ బ్రదర్స్)
సహకారదర్శకుడు	...	సి. నాగేశ్వరరావు బి. ఏ.
సహాయ దర్శకుడు	...	కె. రామ్‌సూరి
ప్రెస్ పబ్లిసిటీ	...	జ్యోతీ పబ్లిసిటీస్
పబ్లిసిటీ డిజైన్స్	...	స్టూడియో కేతా
రికార్డింగ్	...	శివరావు (విజయా) మదన్ (వాహిని)
		నాదన్ (కర్పగం) వాల్కే (వాసూ)
పాటల రికార్డింగ్	...	స్వామినాధన్
రీ రికార్డింగ్		విజయాగార్డెన్స్
ప్రొసెసింగ్	...	వాహిని
స్టూడియోస్	...	వాహిని, విజయా, కర్పగం, వాసూ
అవుట్‌డోర్ యూనిట్	:	ప్రసాద్ ప్రొడక్షన్స్, సావిత్రి ప్రొడక్షన్స్
ప్రొడక్షన్	:	బి. యన్. ఆర్, మోహన్‌రావ్, అజీజ్

రామ విజేతా ఫిలింస్

తల్లితండ్రులు

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె.బాబూరావు

నిర్మాత: కె.ఎ.ప్రభాకర్

